ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమ వారం, మార్చి 21, 2011

పధ్నాల్గవ సమావేశము, సంపుటము III, సంబరు. 4

వికృతి నామ సం. ఫాల్గుణ బ. 2

**MONDAY, THE 21ST MARCH, 2011**

**FOURTEENTH SESSION, VOLUME III, NO.4**

**30 PHALGUNA, 1935 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## సోమ వారం, మార్చి 21, 2011

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

3. వాయిదా తీర్మానాలపై చర్చకు అనుమతి గురించి.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2011, మార్చి 21 వ తేది, సోమ వారం**
పధ్నాల్గవ సమావేశపు పదహారవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * * * *

MR. CHAIRMAN: Now, Question Hour.

MR. CHAIRMAN: Today, I have received four adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu & others regarding constitution of a Joint Legislature Committee to enquire into the irregularities and corruption in allotment of lands to the private entrepreneurs and misuse and non-utility of the allotted lands has been disallowed.

The second adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu & others regarding need to discuss about the hunger strike by Sri B.V. Raghuvulu on Dalit problems and arrests made thereon has also been disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu & others regarding need to discuss about the implementation of special packages to Dalits, Girijans, minimum wages to contract employees etc., and rights provided under Constitution and also fast unto death undertaken by Sri B. V. Raghavulu in this regard has also been disallowed.

The fourth and the last adjournment motion notice given by Sri Dachuri Rami Reddy Garu & others regarding need to discuss about the non-working of nodal agencies appointed for implementation of schemes to Scheduled Castes and Scheduled Tribes, non-implementation of Koneru Ranga Rao Committee recommendations and also appointment of Chairman and Members to the SC & ST Commission has also been disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం): సార్, గతంలో కూడా బ్రాహ్మణీ స్టీల్స్‌కు సంబంధించిన అంశంలో మేము ఫైట్ చేయడం జరిగింది, దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు రావాలనీ, సమాధానం చెప్పాలని కూడా మేము డిమాండ్ చేయడం జరిగింది. దానికి ప్రాపర్‌గా గవర్నమెంట్ అస్సూరెన్స్ ఇవ్వలేకపోయింది, ఇంకా అది పెండింగులో ఉంది. అలాగే, జగతి పబ్లికేషన్స్ విషయంలో పెట్టుబడుల గురించి కూడా ఒక జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ వేయమని తీర్మానం చేయడం జరిగింది. ఈ రోజు అసెంబ్లీలో కూడా అదే డిమాండ్ చేయడం జరుగుతోంది. ఈ రోజున ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా మాకు కన్పిస్తున్నదేమిటంటే, జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ అనేది సాంప్రదాయం లేదు అనే భావనతో ఉన్నట్లు తెలుస్తున్నది. కానీ, ఇతర రాష్ట్రాలలో ఉన్న తెలుగువారి సమస్యలను పరిశీలన చేయడం కోసం గతంలో తమరి ఆధ్వర్యంలో జాయింట్ లెజిస్లేటివ్ కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీకి తమరే ఛైర్మన్‌గా ఉండడం జరిగింది. అదేవిధంగా, ఈ రోజున రకరకాలుగా లాండ్స్‌కు సంబంధించి అన్నీ మిస్‌యూజ్ అవడం జరిగింది. ఇచ్చిన భూముల విషయంలోనూ, అందుకు సంబంధించిన అలాట్‌మెంట్ల విషయంలోనూ అధికార దుర్వినియోగం జరిగింది.

అంతేగాక, కేటాయించిన భూములు పూర్తిగా వినియోగంలోకి రాలేదని ప్రభుత్వమే కొన్ని దఫాలుగా చెప్పడం జరిగింది. ఐ.టి. సెజ్‌లలో సుమారుగా 60 శాతం భూమి ఉపయోగంలోకి రాలేదు. అదేవిధంగా సెజ్‌లు, ఇండస్ట్రీలు మొదలైన వాటికి కేటాయించిన భూమి కూడా ఉపయోగంలోకి రాలేదు. కాబట్టి, వీటన్నింటిని రద్దు చేసి, ప్రభుత్వమే తిరిగి తీసుకోవలసిన అవసరం ఉందని గతంలో మేము డిమాండ్ చేయడం కూడా జరిగింది. వీటన్నింటిని పరిశీలించడానికి ఒక హౌస్ కమిటీని, అది జాయింట్ లెజిస్లేచర్ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేయవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము. దీనికి సంబంధించిన చర్చ జరగడానికి వీలుగా ఈ రోజు అజెండాను వాయిదా వేసి, చర్చ జరపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, మా ఎడ్జర్న్‌మెంట్‌ను మూవ్ చేసేముందు హౌస్‌లో రికార్డ్స్‌ను స్ట్రెయిటెన్ కావడం కోసం నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. మన హౌస్‌లో ఒక మంత్రిగారు ప్రకటన చేసిన తరువాత మరొక మంత్రిగారు వచ్చి దానిని తన వైపు నుంచి సరి చేయడం జరిగింది. మిగిలిన వ్యవహారాలకు సంబంధించి మరొక మంత్రిగారు వస్తారని చెప్పారు. ఆనాడు మేము జేఎల్‌సి అడిగాము, దానిమీద మీరు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు, అది వాయిదా పడింది. మరొక హౌస్‌లో ఇంతకంటే క్రొత్త విషయాలను చర్చిస్తున్నారు. దయచేసి, వీటిని పెండింగులో ఉంచకుండా, ఈ సెషన్‌లో ....

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఎడ్జర్న్‌మెంట్ ఇచ్చింది, ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి ...

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, వీటికి సంబంధించి ఈ సెషన్‌లో ఆ విషయాలను చర్చించాలని కోరుతున్నాను. ఈ రోజున రాఘవులు గారు, ఇతర పెద్దలు ఆంధ్ర దేశంలో ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన అనేక పెండింగ్ అంశాల గురించి, వారికి వచ్చే డబ్బు వారికి ఖర్చుపెట్టకుండా ఉండే పరిస్థితి విషయమై, ఇంకా అనేక విషయాల మీద ఒక డిమాండ్ ఇచ్చి, నిరాహార దీక్షకు కూర్చుంటే, వారిని బలవంతంగా తీసుకువెళ్ళి మందులు, ఆహారం ఎక్కించడానికి ప్రయత్నం చేశారు, అయినా సరే అందరూ దీక్ష కొనసాగిస్తున్నారు. వారందరూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. దయచేసి మీరు దీని మీద ఒక ప్రకటన చేసి, వారితో సంప్రదింపులు జరిపి, ప్రశాంత పరిస్థితులు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆ విషయాలను లోతుగా చర్చించేందుకు వీలుగా శాసన మండలిని వాయిదా వేసి, రెగ్యులర్ డిస్కషన్ చేసే ముందు ఈ చర్చను చేయమని వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (నల్గొండ) : అధ్యక్షా, రాఘవులు గారు ఈనెల 17వ తేదీనుంచి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు, వారితోపాటు ఎక్స్ ఎం.పి బాబూరావు, ఎస్. వీరయ్య, నాగయ్య ఈ నలుగురు దీక్షను ప్రారంభించడం జరిగింది. ఇందులో ప్రధానంగా 50 డిమాండ్లు, అందులో ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి.ల ఫండ్స్‌కు సంబంధించి నోడల్ ఏజన్సీల ద్వారా ఖర్చు చేయాలని ప్రభుత్వమే గతంలో జీవోలు ఇచ్చింది. కానీ దానిని అమలు చేయడం లేదు. సంవత్సరాల తరబడి ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన నిధులు ప్రక్కదారిపడుతున్నారు. వాటివలన దళిత కాలనీలు, గిరిజన తండాలు, వారికి సంబంధించిన కమ్యూనిటీ హాల్సు, రోడ్లు మొదలైనవన్నీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి, వారు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. చివరకు వారికి స్మశానవాటికలు కూడా లేని పరిస్థితి ఉంది, ప్రభుత్వం మాత్రం జీవోలమీద జీవోలు ఇచ్చి, ఎస్.సి., ఎస్.టి., కమీషన్లు, నోడల్ ఏజన్సీ, మొదలైన వాటిని నియమించారే తప్ప వాటికి సంబంధించిన కమీషనర్లు, ఛైర్మన్లు, మెంబర్లు ఎవరూ లేరు. వీటికి సంబంధించి గతంలో గౌరవ

ముఖ్యమంత్రిగారు కూడా ఒప్పుకున్నారు, కానీ ఇంతవరకూ ఏవీ అమలుజరగడం లేదు. మేము ఇచ్చిన 50 డిమాండ్లు కూడా గతంలో ప్రభుత్వం అమలు చేస్తామని హామీ ఇచ్చినవే సార్. ఇందులో చాలావరకూ జీవోలు కూడా ఇచ్చారు, కానీ అమలు జరగకపోవడం వల్ల దళితులలో చాలా అసంతృప్తి ఉంది, ఈ సమస్యల పరిష్కారం కోసమే, మా పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాఘవులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. దళిత, గిరిజనులే కాదు, ప్రజాస్వామిక వాదులందరూ ఉద్యమాన్ని బలపరుస్తున్నారు. రేపు పెద్దఎత్తున ర్యాలీకూడా జరపబోతున్నారు, కావున ఈ సమస్య చాలా ప్రధానమైనది, ప్రాధాన్యత కలిగినది కాబట్టి పై సమస్యలను ఈ సభలో చర్చించాలని తమరి ద్వారా కోరుతున్నాను. ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు కూడా స్పందించవలసిన అవసరం ఎంతో ఉంది. కానీ, అన్యాయం జరుగుతోంది. సార్, మేము ముఖ్యమంత్రిగారిని కలిశాము, వారు కూడా సానుకూలంగా స్పందిస్తామని చెప్పారు, కానీ దురదృష్టం ఏమిటంటే, 19వ తేదీ అర్థరాత్రి అక్రమంగా, దౌర్జన్యంగా రెండు, మూడు వందల మంది పోలీసులను పెట్టి వారిని అరెస్టు చేసి, గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. ఇది చాలా అన్యాయం, కావున దీని మీద చర్చించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం) : అధ్యక్షా, మేము ఇచ్చే వాయిదా తీర్మానం కూడా ఇదే అంశానికి సంబంధించినది. ఇందులో కొత్త కోర్కెలు, గొంతెమ్మ కోర్కెలు ఎక్కడా లేవు, ఇంతకుముందే గవర్నమెంట్ కమిట్ అయినటువంటివి, దీనిమీద జీవోలు వచ్చాయి కానీ, వాటికి సంబంధించిన వ్యవస్థ సరిగ్గా పనిచేయడం లేదనేది ముఖ్యమైనది. మనమందరం కూడా అన్ని సందర్భాలలో హరిజనులను, గిరిజనులను అభివృద్ధిచేయాలని, వీరికి చాలా డబ్బులను కూడా కేటాయించడం జరుగుతోంది కానీ, అవి వారికి అందడం లేదు. అదేవిధంగా జిల్లాపరిషత్తులకు సంబంధించిన డబ్బును కేటాయించేటప్పుడు కూడా అందులో 15శాతం కోటా డబ్బును కేటాయించడం లేదు, జనరల్ ఫండ్‌ను జనరల్‌గానే ఖర్చు పెట్టేస్తున్నారు. ఇది కేవలం నోటీసు ఇచ్చిన వాళ్ళకు సంబంధించిన సమస్య కాదు, ఒకసారి ట్రెజరీ బెంచీల వాళ్లు కూడా ఆలోచించాలి. మొత్తం ఎస్.సి., ఎస్.టి.ల క్షేమం కోరేవాళ్ళందరూ దీని గురించి ఆలోచించాలనీ, మాతోపాటు గొంతు కలపాలని, దీని మీద అరగంటసేపు అయినా చర్చ జరిపి వారికి తగిన న్యాయం చేయాలని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, మా నియోజకవర్గంలో 40 శాతం మంది గిరిజనులు వున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వం డబ్బులు కేటాయించడం లేదు, అభివృద్ధికి అవకాశాలు కల్పించడం లేదని ఆందోళన చేస్తున్నారు. వాటిని పురస్కరించుకునే రాఘవులు గారు అక్కడ ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం రాఘవులు గారి నిరాహారదీక్షను అణచివేయాలనే ఉద్దేశ్యంతో వారిని అర్థరాత్రి అరెస్టు చేసారు. ప్రజా ఉద్యమాలు వచ్చినపుడు వారితో చర్చించి సమస్యలు పరిష్కరించాలి కాని, పోలీసులను పెట్టి ఉద్యమాలను ఎవరూ అణచి వేసేందుకు ప్రయత్నించ కూడదు.

మిస్టర్ చైర్మన్ : ఎస్సి, ఎస్టి ల సమస్యల గురించి మనం బిఏసిలో డిస్కస్ చేసాము. It is there on the agenda. It is coming up. హౌజ్ అగ్రీ అయితే, I can advance it to 24th also, so that you can discuss this point.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్ ) : ఎస్సి/ఎస్టి సబ్‌ప్లాన్స్ మీద మీకు ఆల్‌రెడీ నోటీసు ఇచ్చాము. రాఘవులు గారు దాని మీద నిరాహారదీక్ష చేస్తున్నారు. మన రాష్ట్రానికి సంబంధించి, మనం పెట్టుకున్న రూ.1.28 లక్షల కోట్ల బడ్జెట్‌లో .....

మిస్టర్ చైర్మన్ : మీకు ఆ సబ్జక్ట్ కావాలంటే ఈ నెల 24 నాడు పెట్టుకుందాం.

( ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

MR. CHAIRMAN: I have not allowed. Alright, 24th evening, we can have it. I have disallowed the adjournment and I have not allowed any adjournment motion.

శ్రీ ఎస్. విజయరామరాజు (పాతపట్నం) : మీరు ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను డిస్‌లౌ చేస్తూ, 24వ తారీఖు నాడు డిస్కషన్‌కు అలౌ చేసారు. ఆ రోజు డిస్కషన్‌కు మాకు అభ్యంతరం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, రాఘవులు గారు నిరాహారదీక్షకు ఉపక్రమిస్తూ, 50 డిమాండ్లను గురించి పేర్కొనడం జరిగింది. ఇవేమీ కొత్తవి కాదు, ప్రభుత్వం గతంలో పరిశీలన చేస్తామని చెప్పినవే. బాధాకరమైన విషయం ఏమిటంటే, ప్రభుత్వం యాక్షన్‌లో మెటీరియలైజ్ కావడం లేదు.

మనం ఇక్కడ జరిపే చర్చలకైనా సరే, కొంతయినా రిజల్ట్స్ వుండాలి. కొన్నయినా ఫలితాలు రావాలి. క్వశ్చన్స్ కాని, ఆన్సర్స్ కాని, ఏమైనా రిజల్ట్స్ ఒరియంటెడ్‌గా వుండాలి. అట్లా జరగకపోవడం వల్లనే నాయకులు నిరాహారదీక్షకు కూర్చోవడం జరుగుతోంది. ఒక జాతీయ పార్టీకి సంబంధించిన రాష్ట్ర నాయకులు ఆయన. ఆయన నిరాహారదీక్ష చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక డెలిగేషన్ వెళ్లి మీ సమస్యలు ఏమిటి, అసలు ఎందుకు చేస్తున్నారని అడిగి, వాటిని పరిశీలన చేస్తామని చెప్పే పరిస్థితి మన రాష్ట్రంలో లేకపోవడం దురదృష్టకరమైన విషయం. అసలు కనీసం కర్టసీనైనా పాటించాలి కదా.

అంటే నాయకులు ఎవరైనా నిరాహారదీక్ష చేస్తుంటే, చేసుకుంటే చేసుకోనీయండి, రెండు రోజులో, మూడు రోజులో అయిన తరువాత ఆసుపత్రిలో చేర్పించి గ్లూకోజు ఎక్కించవచ్చు అనుకునే పద్ధతి కరెక్ట్ కాదు. నాయకులు నిరాహారదీక్ష చేస్తుంటే ఆ విషయం మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలి, సభలో ఆ విషయం గురించి చర్చించాలి. చర్చకు ఎవరూ దూరంగా వుండే పరిస్థితులు లేవు, అందువల్ల ఆయన 50 డిమాండ్ల మీదా చర్చ జరగాలని కోరుతున్నాను.

డా. పి.శంకర రావు (సికింద్రాబాద్ కంటోన్మెంట్) : సర్, ఈ రోజే నేను రాఘవులు గారి దగ్గరకు వెళతాను. మా ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో వుంది. దళితులకు, గిరిజనులకు, వెనుకబడిన, అణగారిన వర్గాల వారి ఉన్నత వికాశానికై ఈ ప్రభుత్వం చాలా కట్టుబడి వుంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా Out if 29 States, only our State is giving maximum. తప్పకుండా రాఘవులు గారి దగ్గరకు వెళతాము, వారికి నచ్చచెబుతాము. ఫ్లోర్ లీడర్స్ అందరితో మీటింగ్ పెట్టి చర్చించి సమస్యను పరిష్కరిస్తాము, గౌరవ సభ్యులు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఒక డాక్టర్‌గా, ఒక మంత్రిగా we got much responsibilities and we have got human consideration for his health.

మిస్టర్ చైర్మన్ : మన మిత్రులు, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, రాఘవులు గారి 50 డిమాండ్ల మీద, చర్చ జరగాలి. అట్లాగే జెఎసి వేయాల్సిందిగా కూడా మేము అంతకు ముందు డిమాండ్ చేసాము. కాబట్టి జెఎసికి ప్రభుత్వం అంగీకరించాలని మళ్లీ డిమాండ్ చేస్తున్నాము.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (గుంటూరు): గెలిచిన సభ్యులందరికీ నా శుభాకాంక్షలు.

మిస్టర్ చైర్మన్ : గెలిచి వచ్చిన డెప్యూటీ చైర్మన్ గారికి, గెలిచి వచ్చిన మిగిలిన సభ్యులందరికీ ఈ సభ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. సబిత (మహేశ్వరం ) : గెలిచి వచ్చిన గౌరవ సభ్యులందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, బిజినెస్‌ను ఎడ్జర్న్ చేసి చర్చకు అలౌ చేయమని కోరుతున్నాను. ఇది చాలా సీరియస్ మాటర్. మూడు రోజులుగా అసెంబ్లీలో జరుగుతున్నదే. కొత్త ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత కౌన్సిల్‌ను అసలు పట్టించుకోవడం లేదు.

మిస్టర్ చైర్మన్ : అట్లా ఎప్పుడూ లేదు. నేను ఎప్పుడు కలిసినా మీ సభ బాగా జరుగుతోందని అన్నారు. I totally disagree. In fact, the whole Cabinet congratulated.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, వై.ఎస్. గారు ఇక్కడకు తరచుగా వస్తూ వుండేవారు. రోశయ్య గారు ఇక్కడే వుండే వారు. మరి కొత్త ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఇక్కడ వుండకపోతే ఎట్లా ?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : సర్, గవర్నమెంట్ ఆల్‌రెడీ ఒప్పుకుంది. అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేసిన సమస్య, ట్రైబల్ ప్రాంతాలలో వున్న ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించిన సమస్య. ఐటిడిఎలలో పి.ఒ.లు లేనందువల్ల అక్కడ వున్న మొత్తం విద్యా వ్యవస్థ కుప్పకూలిపోయింది. ఈ సమస్యలన్నీ వున్నాయి. రకరకాలైన సందర్భాలలో ఉపాధ్యాయ సంఘాలతో కాని, ఆ సంఘాల జెఎసిలతో కాని ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల అమలులో మేము చేసే పోరాటాలతోపాటుగా ఒక పార్టీ నాయకుడు చేసే పోరాటాన్ని మేము సమర్థిస్తున్నాము.

MR. CHAIRMAN: The Government has agreed for discussion on this point on 24th of March, 2011.

శ్రీ చుక్కా రామయ్య : రాఘవులు గారి ఇష్యూస్ గురించి చర్చించండి.

డా. పి.శంకర రావు : ఇది చాలా సీరియస్ ఇష్యూ . దీని గురించి అందరు ఫ్లోర్ లీడర్స్‌తో డిస్కస్ చేయడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని అందరికీ తెలిసిన విషయమే.

ఉ. 10.20

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏదో అడగాలనే ఉద్దేశంతో అడుగుతున్నారు తప్ప మెరుగైన సలహాలు ఇస్తే తప్పకుండా అమలయ్యేలా చూస్తాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మెరుగైన సలహాలే ఇస్తున్నాం. మీరు (ప్రభుత్వం) ఇచ్చిన జీఓలు ఇంత వరకూ అమలు జరగలేదు.

డా.పి.శంకర్రావు : తప్పకుండా అమలయ్యేలా చూస్తాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మాక్కావలసింది కంటి తుడుపు చర్యలు కాదు సార్.

డా.పి.శంకర్రావు : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వారేమీ ఆందోళన చెందవలసిన అవసరం లేదు. రాఘవులు గారి ఆరోగ్యం గురించి మాకు ఆందోళనగా ఉంది. వారు ఏ ఉద్దేశంతో దీక్ష చేస్తున్నారో తప్పకుండా ప్రభుత్వం వాటన్నింటినీ అమలయ్యేలా చూస్తుంది.

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజు (పాతపట్నం) : సార్, బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో షార్ట్ డిస్కషన్ క్రింద తమరు ఈ అంశాన్ని దయతో అడ్మిట్ చేశారు. చర్చకు వస్తుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : చర్చకు రావడం లేదు సార్.

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజు : వినండి. మీ తరఫున మా తరఫున ఛైర్మన్ గారిని అభ్యర్థిస్తున్నాం. బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో చర్చించిన మీదట ఈ అంశం కూడా ఎజెండాలో చేర్చబడింది. తప్పకుండా చర్చకు తీసుకుంటారు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, దీని ఇంపార్టెన్స్ గుర్తించి పదిరోజుల క్రితమే నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేసి 311 క్రింద దీన్ని చర్చకు అవకాశం ఇవ్వాలని అడగటం జరిగింది. ఈ క్రమంలో శ్రీ బి.వి.రాఘవులు ఈ విషయం మీద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. నేను పది రోజుల క్రితమే మిమ్మల్ని పర్మిషన్ అడిగాను కాబట్టి నిరాహార దీక్షను కూడా దృష్టిలో పెట్టుకుని దీన్ని అడ్మిట్ చేసి డిస్కస్ చేయమని కోరుతున్నాను. రాఘవులు గారు నిరాహార దీక్ష చేస్తున్నారు కాబట్టి దీన్ని 24 వ తారీఖు దాకా పొడిగించడం మంచిది కాదు.

MR CHAIRMAN: Government decided to take-up the discussion on March 24th 2011.

శ్రీ దాడి వీరభద్రరావు : వాయిదా తీర్మానాన్ని యాక్సెప్ట్ చేయండి. ఈ వాయిదా తీర్మానం మీద గవర్నమెంటును ముందుకు రమ్మనమనండి. ఇప్పుడే చర్చిద్దాం. ఎప్పుడో జరిగితే కుదిరే పరిస్థితి కాదు. ఇప్పుడే చర్చించమనండి. ఎట్లాగూ వాయిదా తీర్మానం ఇచ్చాం కాబట్టి ఇప్పుడే చర్చిద్దాం రమ్మనమనండి.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి (ఖమ్మం) : ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్.... దీని మీద నోడల్ ఏజెన్సీ రిలవెన్స్ ఉంది. వాస్తవానికి చాలా పెద్ద యెత్తున పేదలకు మేలు చేసే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక కోట్ల రూపాయలు వస్తున్నాయి. దీని మీద అటూ, ఇటూ డైవర్ట్ కావడం, సరిగ్గా నిధులు అందక పోవడం, కొన్ని చోట్ల అవకతవకలు జరగడం ఇవన్నీ ఉన్న మాట వాస్తవం. గౌరవ మంత్రి శంకర్రావు గారు,విజయ రామరాజు గారు కూడా చెప్పారు. వారితో పాటు అందరం మాట్లాడుకొని బి.వి.రాఘవులు గారు నిరాహార దీక్ష చేస్తున్నారు, వారు చెబితేనే ప్రభుత్వానికి తెలుస్తుంది అని కాకుండా వారు వారి పార్టీ తరఫున ఉద్యమాన్ని చేస్తున్నారు దానికి equal concerned ఉంది. అంత కంటే ముందు అధికార పార్టీలో ఉన్న మాకు కూడా ఆ విషయం మీద concerned ఉంది. ఎస్సీ, ఎస్టీలకు తప్పనిసరిగా వాళ్లకు అందాల్సిన నిధులు వారికందాల్సిందే. అందులో తేడా లేదు. 24 వ తారీఖు సమగ్రంగా చర్చిస్తామని ప్రభుత్వం చెప్పింది కాబట్టి బిజినెస్ లోని వేరే అంశానికి వెళ్లడం మంచిది. దయచేసి నేను క్రిటిసిజమ్ కొరకు చెప్పడం లేదు. వెస్ట్ బెంగాల్, కేరళలో 14 శాతం ప్రజలు అర్థాకలితో ఉన్నారు. ఆ రాష్ట్రాల్లో పిడిఎస్ సిస్టమ్ మీద కూడా ఎటాక్ చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో సమగ్రంగా, అనేక రకాలుగా ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనంత చేస్తున్నప్పటికీ కొన్ని చోట్ల పక్కదారి పడుతున్నది. ఇంప్లిమెంటేషన్‌లో ఇబ్బందులున్నాయి. తేడా ఉంది. హాస్టళ్ల నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయి. Presence ఉన్నా లేనట్లుగా ఈ విధంగా రకరకాల కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో వాస్తవం ఉంది. తప్పకుండా ప్రభుత్వం సమగ్రంగా ఎంక్వైరీ చేసి ఆయా వర్గాలకు న్యాయం చేయవలసిందేనని ప్రభుత్వం తరఫున చెబుతూ దయచేసి బిజినెస్‌కు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్‌రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో గతంలో కూడా ఎడ్యుకేషన్ గురించి యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ గురించి చర్చించాలని డిసైడ్ చేశాం. ఈసారి కూడా డిసైడ్ చేశాం. కానీ చర్చకు షార్ట్ డిస్కషన్స్ రావడం లేదు, బిగ్ డిస్కషన్స్ రావడం లేదు. అసలు డిస్కసషన్స్‌కే రావడం లేదు. భాషా పండితులకు ప్రమోషన్లు రావడం లేదు. MEO, DEO పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సక్సెస్ స్కూళ్లలో గ్రేడ్.1 భాషా పండితుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విధంగా అనేక సమస్యలు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఎదుర్కొంటున్నది. బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో మనం యూనిఫైడ్ సర్వీసు రూల్సు గురించి, టీచర్ సర్వీసు రూల్సు గురించిన అంశాలను పెట్టడం జరిగింది. కనీసం 24, 25 తేదీల్లో ఒకరోజు ఈ అంశాల మీద మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. ఒక సంవత్సరం అయింది. మనం ఎజెండాలో ఈ అంశం పెట్టినా చర్చకు రావడం లేదు.

శ్రీ వై.ఎస్.వివేకానందరెడ్డి (కడప) : సార్, మనం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో 7వ అంశంగా దీన్ని చేర్చాము. కావాలంటే దీన్ని మొదటి ప్లేసులో పెట్టండి. షార్ట్ డిస్కషన్ మొదలు పెట్టినప్పుడు ఈ అంశంతోనే మొదలు పెడదాం.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగుతున్న శాసన మండలి శత సంవత్సర ఉత్సవాల సందర్భంగా మీరు, ఇతర సభ్యులు అక్కడకు వెళుతున్నారని తెలిసింది. శాసన

మండలి సభ్యులందర్ని కూడా అక్కడకు తీసుకు వెళితే బాగుంటుందని ఈ సందర్భంగా తమర్ని కోరుతున్నాను. బీహార్‌లో శత సంవత్సర ఉత్సవం జరుపుకుంటున్నారు కాబట్టి మన సభ్యులందర్నీ అక్కడకు తీసుకు వెళ్లాలని నా విన్నపం.

MR.CHAIRMAN: We will celebrate Centenary Celebrations here also. 1958 వ సంవత్సరంలో ఈ సభ మొదలైంది. 50 సంవత్సరాలు దాటింది.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి : మధ్యలో బ్రేక్ వచ్చింది కదా!

MR.CHAIRMAN: Bihar Legislative Council Chairman గారు కనీసం ఫ్లోర్ లీడర్స్ ఉత్సవాలకు హాజరు కావాలని పర్సనల్‌గా రిక్వెస్ట్ చేశారు. Your request is too late. ముఖ్యమంత్రి గారికి చెప్పినప్పుడు వెళ్లి రండని చెప్పారు.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి : అధ్యక్షా, సభ్యులందరూ రాలేకపోతే ఫ్లోర్ లీడర్స్‌ని రమ్మని అడిగి ఉంటారు! అందువల్ల మీరు ప్రభుత్వానికి పర్మిషన్ కోసం అప్లై చేస్తే అందరం వచ్చి అక్కడ జరిగే విషయాలను తెలుసుకొని అదే విధంగా ఇక్కడ ఫాలో అయ్యే పద్ధతి చూద్దాం.

మిస్టర్ ఛైర్మన్ : రేపు ఉదయం 11 గంటలకే అటెండ్ కావాలి. ఇప్పటికిప్పుడు అంటే సమయం లేదు.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి : పర్మిషన్ వస్తే సాయంత్రం బయలు దేరి రేపొద్దునకు అక్కడకు చేరవచ్చు కదా!

మిస్టర్ ఛైర్మన్ : కృష్ణారెడ్డి గారూ మీరు అరచేతిలో ఆకాశాన్ని చూపిస్తున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, మొత్తం 50 డిమాండ్లు ఉన్నాయి. ఇందులో దళితులవి, మహిళలవి, ఉపాధ్యాయులవి, కాంట్రాక్ట్ లెక్చరర్స్, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు మొదలైన చాలా సమస్యలున్నాయి. ఇవన్నీ కూడా ప్రభుత్వం అంగీకరించి అమలు చేయలేదు. వీటి కోసం ప్రత్యేకమైన బడ్జెట్ పెట్టవలసిన అవసరం లేదు. అదనంగా నిధులు ఇవ్వవలసిన అవసరం లేదు. తాత్కాలికంగా ప్రభుత్వం చొరవ చూపి అమలు చేస్తే అమలు జరిగే చిన్న చిన్న విషయాలే. కౌలుదార్లకు గుర్తింపు కార్డులిస్తామన్నారు. ఇప్పటిదాకా కౌలుదార్లకు గుర్తింపు కార్డులివ్వలేదు. ఇంత వరకూ వారి సమస్య పరిష్కారం కాలేదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం కూడా ఇవ్వలేదు. చాల సమస్యలున్నాయి. కాబట్టి ఈ 50 సమస్యలు చాలా సీరియస్ సమస్యలు. కాబట్టి వీటి మీద చర్చ జరగాల్సిందే.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ల్యాండ్ ఎలాట్‌మెంట్స్‌కు సంబంధించి జెఎలొసి వేయాలని డిమాండ్ చేస్తున్నాం. సభ కూడా కేవలం వారం రోజులు మాత్రమే జరుగుతుంది. అందుచేత జెఎల్‌సీని అపాయింట్ చేస్తూ ముందుగా ప్రభుత్వం నుంచి ఒక స్టేట్‌మెంటు రావాలి. ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేస్తారని ఒక పేపర్‌లో రావడం జరిగింది. మేము కూడా దాని గురించి అడిగాం, ముఖ్యమంత్రి గారిని ఈ సభలోకి రమ్మనండి అని అడిగాం. దానికి సరియైన సమాధానం లేదు. నాగేశ్వర రావు గారు చెప్పినట్లుగా రికార్డులు బ్రైట్‌గా రావలసిన

అవసరం ఉంది. మేము స్పెసిఫిక్‌గా డిమాండ్ చేస్తున్నాం. ఈ ల్యాండ్ ఎలాట్‌మెంట్స్ తాలూకు అక్రమాల మీద జెఎల్‌సి నియామకం చేయాలి. దాని మీద ప్రభుత్వం ఇప్పుడు చర్చకు అవకాశం ఇవ్వాలి.

MR.CHAIRMAN: You have given motion for call attention and it is posted on 24.03.2011.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, జగతి పబ్లికేషన్స్ తాలూకు ల్యాండ్ ఎలాట్‌మెంటు మీద ఇంతకు ముందే కేసు ఎస్టాబ్లిష్ అయింది.

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజు : సార్, అపోజిషన్ లీడర్ దాడి వీరభద్రరావు గారు స్టేట్‌మెంటు ఇవ్వమన్నారు. Statement is ready with the Minister, now the Minister is in Legislative Assembly. After that he will come and furnish the statement.

ఉ.10.30.

SRI PUVVADA NAGESWARA RAO: Sir, already seized by this House.

MR CHAIRMAN: I think you are decided not to proceed with the House.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, చివరి నిమిషం వరకు సభలో మంచిగా పనిచేసి మీ సర్టిఫికేట్ పొందాలని మా అభిప్రాయం.

మిస్టర్ ఛైర్మన్ : ఈ అంశంపై 24వ తేదీ చర్చ జరపడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, ఇది ముఖ్యమైన అంశం కాబట్టే చర్చించమంటున్నాము.

(శ్రీ చేరుపల్లి సీతారాములుగారు ''ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను నోడల్ ఏజెన్సీ ద్వారా అమలుకు ప్రత్యేక చట్టం చేయాలి'' అనే ప్ల కార్డును అధ్యక్ష స్థానంవైపు ప్రదర్శించారు).

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఒకే అంశం మీద ఇద్దరు మంత్రులు భిన్న అభిప్రాయాలను తెలియజేశారు. అందుకే జె.ఎల్.సి వేయమని అడుగుతున్నాము. కానీ వాళ్లేమో హౌస్‌ను నడపకుండా అడ్డుకుంటున్నారు. హౌస్ నడవనివ్వకపోతే వాళ్ళ ఇష్టం సార్.

MR CHAIRMAN: You come with a different form, then I will allow your discussion.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, వాయిదా తీర్మానం మీద చర్చ జరగాలి.

MR CHAIRMAN: Now the House is adjourned for fifteen minutes

(The House adjourned at 10.31 a.m., for fifteen minutes)

ఉ.11.00

**THE HOUSE REASSEMBLED AT 11.04 A.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

MR CHAIRMAN: Question Hour is over, all the questions are postponed.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మా సమస్యల మీద 50 డిమాండ్లు ఉన్నాయి. ఈ డిమాండ్ల మీద చర్చ జరగాలి, చర్చకు అవకాశం ఇవ్వమని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, Item No.II & III of the Agenda. All the papers are deemed to have been laid on the Table of the House. Now, Item No.IV, Short Discussion on Weavers.

**PAPERS LAID**

**ITEM NO. II:**

***1.*** A copy of the Annual Administration Report of Andhra Pradesh State Road Transport Corporation for the year 2007 - 2008 as required under Section 33(4) of Road Transport Corporation Act, 1950.

***2.*** A copy of in each of the Notifications issued in G.O. ms. No. 1373, 1374 and 1375, Revenue (Ex-III) Department, dated 15.11.2010, as required under Section 72(4) of the Andhra Pradesh Excise Act, 1968.

**ITEM NO. III:**

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 11th March, 2011,

**ITEM NO. IV:**

***1.*** Short discussion on problems of Weavers in the State.

***2.*** Short discussion on fee reimbursement.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, భూముల ఎలాట్‌మెంట్ గురించి జె.ఎల్.సి వేయాలని మేము డిమాండు చేస్తున్నాము. ఎందుచేతనంటే ప్రభుత్వం కూడా, మేము ఇన్వెస్టిగేట్ చేస్తున్నాము చర్యలు తీసుకుంటున్నాము అని చెపుతున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకునేకంటే జె.ఎల్.సి వేసి శాసన సభ, శాసన సభ్యులుతో ఒక కమిటీ వేస్తే, డిటేల్డ్‌గా వివరాలు తెలిసే అవకాశం ఉంటుంది. Sir, we will help the

Government గవర్నమెంటు ఎలాగూ చర్యలు తీసుకుంటాము అని అంటున్నారు కాబట్టి వారికి సహాయం చేయడం కోసం శాసన సభ్యులు తప్పకుండా ఉపయోగపడతారు.

జె.ఎల్.సి వేసి భూముల కుంభకోణంలో జరిగినటువంటి అక్రమాలు ఏవైతే ఉన్నాయో - భూమిని తిరిగి తీసుకోవడానికి, భూమిని పరిరక్షించడానికి కావలసిన చర్యలు, భూములని ఎరగా చూపించి అక్రమంగా పెట్టుబడి పెట్టినటువంటి వ్యవహారాలు, వీటన్నిటి గురించి తప్పనిసరిగా జె.ఎల్.సి వేస్తేనే దానిని పరిశీలించడానికి అవకాశం ఉంటుంది. మేము మరొక సారి డిమాండు చేస్తున్నాము సార్, సభని దయచేసి వాయిదావేసి, జె.ఎల్.సి నియామకం గురించి చర్చ జరగాలని ప్రభుత్వానికి తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మా డిమాండ్లు మొత్తం 50, మిత్రులు ఇంకొక డిమాండు యాడ్ చేశారు అనాథ పిల్లల సమస్యలు కూడా పరిష్కారం చేయాలని మొత్తం 51 డిమాండ్లు సార్. 51 డిమాండ్ల విషయంలో గత ఐదు రోజుల నుంచి రాష్ట్ర కార్యదర్శి రాఘవులు గారు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వారి ఆరోగ్యం బాగా క్షీణించింది. గాంధీ ఆసుపత్రిలో ఉన్నారు. రాఘవులుగారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సభలో చర్చ జరగాలని డిమాండు చేస్తున్నాను. చర్చ జరగక పోతే నేను పోడియం దగ్గరకు వచ్చే అవకాశం ఇవ్వాలి. నేను ఎన్నడూ పోడియం దగ్గరకు రాలేదు సార్. సీరియస్ సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి. ఆ సమస్యల మీద బయట ఉద్యమాలు నడుస్తున్నాయి. రేపు పెద్ద ఎత్తున ర్యాలీ ఉంది. అన్నిటికన్నా ముఖ్యంగా నాయకుల యొక్క ఆరోగ్యం క్షీణించింది. ఈ దశలో కూడా ప్రభుత్వం స్పందించడం లేదు. ముఖ్యమంత్రి గారు స్పదించడం లేదు. దయచేసి ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాము. ప్రయత్నం జరగాలంటే మొదలు సభలో చర్చ జరగాలి, దానిని ఆధారం చేసుకొని ప్రభుత్వం ఒక టీముని నిరాహార దీక్ష చేస్తున్న నాయకుడి దగ్గరకు పంపించి, ఈ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇస్తే, నిరాహార దీక్ష ఉపసంహరించుకునే అవకాశం ఉంది. అందుకని దయచేసి చర్చ జరగాలని నేను కోరుతున్నాను.

MR CHAIRMAN: Nageswara Rao Garu, notice is there for discussion but now he is trying to get that notice near to the podium.

SRI CHERUPALLI SEETHARAMULU: Sir, with your permission.

MR CHAIRMAN: Rules are not permitting, nobody should come.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, మా తోటి సభ్యులు సి.పి.ఎం లీడర్ సీతారాములుగారు నిబద్ధతతో మీ మీద ఉన్నటువంటి గౌరవంతో సభని వాయిదా వేసి రాఘవులుగారు చేసేటువంటి డిమాండ్ల మీద డిస్కషన్, చర్చ జరగాలని చెప్పారు. రాఘవులుగారి ఆరోగ్యం బాగాలేదు. ఆందోళన కరంగా వుంది. వీలైనంతవరకూ సీతారాములు గారిని పోడియం దగ్గరకు రాకుండా నివారించి, సమస్య పరిష్కారానికి దోహదం చేయండి సార్. దయచేసి సభను వాయిదా వేసి, చర్చ జరపాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: I have given direction to the Government to come forward to take up the matter for discussion.

SRI PUVVADA NAGESWARA RAO: Sir, adjourn the house to discuss this issue on that particular day.

MR. CHAIRMAN: we will meet again to discuss on the matter.

ఉ.11.10

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, పోడియం వద్దకు రావడమనేది మంచిది కాకపోయినా తప్పదు. దయచేసి అనుమతి ఇవ్వండి.

(ఆ సందర్భంలో, "ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను నోడల్ ఏజెన్సీ ద్వారా అమలుకు ప్రత్యేక చట్టం చేయాలి" అనే నినాదం వ్రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శిస్తూ, పోడియం వద్దకు రావడానికి గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు గారు ప్రయత్నించ సాగారు.)

శ్రీ మహమ్మద్ జానీ : అధ్యక్షా, సీతారాములు గారు పార్టీ లీడర్ కాబట్టి, పోడియం వద్దకు రావడం బాగుండదు కనుక రావద్దని చెప్పండి.

MR. CHAIRMAN: I have been observing that single member mustering the support since morning.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, అధికార పార్టీ సభ్యులు కూడా మద్దతు ఇవ్వాలి.

మిస్టర్ ఛైర్మన్ : అధికార పార్టీ, ప్రభుత్వం కూడా సానుకూలంగానే ఉంది. మంత్రిగారు కూడా సానుకూలంగానే మాట్లాడారు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) : అధ్యక్షా, ఇది ఏదో ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాదు. గతంలో ప్రభుత్వం ఏవైతే ప్రకటించి అమలు చేస్తామని అంగీకరించినదో, ఆ సమస్యలనే వాళ్లు లేవనెత్తారు. వాటిని అమలు చేయమని అడుగుతున్నారు. దాని వల్ల ప్రభుత్వానికి మేలు జరుగుతుందని వాళ్లు చెబుతున్నారు. దానిని కూడా ప్రభుత్వం పట్టించుకోనటువంటి పరిస్థితుల్లో కూడా రూల్స్, నిబంధనలంటున్నారు. ఆ నిబంధనలను ప్రభుత్వమే పాటించనప్పుడు మేమేమి చేయగలుగుతాం? ఒక రూపాయిని కూడా బడ్జెట్‌లో అదనంగా కేటాయించమని వాళ్లు అడగడం లేదు. గతంలో ఏవైతే ఒప్పుకున్నారో, వాటిని అమలు చేయమని మాత్రమే అడుగుతున్నారు. అక్కడకు వెళ్లి వాళ్లతో చర్చించి వాటిని

అమలు చేస్తామని చెప్పడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటి? రాఘవులు గారిని అర్జంట్‌గా అరెస్ట్ చేసి తీసుకెళ్లి ఆసుపత్రిలో ఎందుకు పెట్టారు?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రాఘవులు గారి ఆరోగ్యం క్షీణిస్తున్నా, ప్రభుత్వంలో కొంచెమైనా స్పందన రావడం లేదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, రాఘవులు గారి ఆరోగ్య పరిస్థితి గురించి ప్రభుత్వం ఆలోచించాలి.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు (తాడికొండ) : అధ్యక్షా, నమస్కారం. గౌరవ సభ్యులు సీతారాములు గారు మరియు ఇతర గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశం చాలా ముఖ్యమైనది. ఎస్సీ, ఎస్టీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా బాధ్యతగా వ్యవహరిస్తోంది. దివంగత ముఖ్యమంత్రి డా. రాజశేఖర రెడ్డి గారి హయాంలోనే నోడల్ ఏజెన్సీకి సంబంధించిన అన్ని విషయాలను చర్చించడం జరిగింది.

(ఒక్కటి కూడా అమలు జరగడం లేదంటూ గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు గారి నుండి అంతరాయం)

వాటి అమలులో కొన్ని ఇబ్బందులున్నాయంటూ ఇప్పుడు రాఘవులు గారు ప్రజల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నారు. రాఘవులు గారు చేస్తున్న దీక్షను కాని, వారి కార్యక్రమాలను కాని నేను వ్యతిరేకించడం లేదు. వారు దీక్షను విరమించి ప్రభుత్వం దగ్గరకు వస్తే, ఎస్సీ, ఎస్టీలకు ఏ విధంగా న్యాయం చేయాలి, వాళ్ల సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలి, ఏ విధంగా వారికి కేటాయించిన బడ్జెట్‌ను సద్వినియోగం చేయాలనే వాటి మీద చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎస్సీ, ఎస్టీలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష కలిగి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సామాజిక న్యాయం జరుగుతుందనే అభిప్రాయంతోనే చాలా రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీలో కలుస్తున్నాయి.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అందువల్ల, సామాజిక న్యాయం గురించి వాళ్లు చేస్తున్న కార్యక్రమాన్ని నేనేమి వ్యతిరేకించడం లేదు కాని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సామాజిక న్యాయం తప్పనిసరిగా జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తుంది. మన ముఖ్యమంత్రి గారు తప్పకుండా వారికి న్యాయం చేస్తారు కాబట్టి దీక్షను విరమించుకొని చర్చలకు రావాలని ఈ సందర్భంగా రాఘవులు గారిని ఆహ్వానిస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ప్రభుత్వానికి ఆ ఉద్దేశ్యమే ఉంటే, అర్థరాత్రి పూట రాఘవులు గారిని ఎందుకు అరెస్ట్ చేయవలసి వచ్చింది? 150 మంది పోలీసులను ఎందుకు పెట్టవలసి వచ్చింది? నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఒక టీం వెళ్లి వారితో చర్చించి సమస్యను పరిష్కారం చేసి దీక్షను ఉపసంహరింప చేయవచ్చు కదా. 150 మంది పోలీసులు దౌర్జన్యం చేసి, బలప్రయోగం చేసి ఎందుకు అరెస్ట్ చేయవలసి వచ్చింది? ఇదెక్కడి న్యాయం?

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీలపై సమానమైన కన్సెర్న్ ఉందని మేమందరం అంటున్నాం. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ గురించి మాట్లాడమని ఇంతకుముందే గౌరవ మంత్రివర్యులు కూడా చెప్పారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, 51 డిమాండ్లు..

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, అల్లాఉద్దీన్ అద్భుత దీపాన్ని పెట్టుకున్నా కూడా 51 డిమాండ్లను పరిష్కరించడం సాధ్యం కాదు. అన్ని డిపార్ట్‌మెంట్లలో కలుపుకొని 51 డిమాండ్లు ఉన్నాయంటున్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రెండు, మూడు ముఖ్యమైన డిమాండ్లను లేవనెత్తితే బాగుంటుంది. మేము కూడా ఉద్యమాలు చేసిన వ్యక్తులమే. రాఘవులు గారు చేస్తున్న కార్యక్రమాన్ని నేనేమీ కించపరచడం లేదు. ఒకవైపు, గౌరవ మంత్రివర్యులు శంకర్ రావు గారు అక్కడకు వెళ్లి చూస్తామని సభలో చెప్పారు. 24 వ తేదీన ప్రభుత్వం స్టేట్‌మెంట్‌తో వస్తుంది కాబట్టి, ఆ రోజు చర్చ పెడతామని చెప్పిన తరువాత కూడా పోడియం దగ్గరకు రావడానికి అనుమతి ఇవ్వమని సీతారాములు గారు కోరడం ఏమీ బాగా లేదు. నాగేశ్వరరావు గారూ, అందరి కన్సెర్న్ ఏమిటంటే.. దీనిలో ప్రాముఖ్యత ఉంది కాబట్టి ఈ ప్రభుత్వం తప్పనిసరిగా చిత్తశుద్ధితో ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన రాష్ట్రం భారతదేశంలో మరెక్కడా లేదు. అయినా, అవకతవకలు జరుగుతున్నాయనీ, నిధులు డైవర్ట్ అవుతున్నాయనీ, లాప్సెస్ ఉన్నాయనే ఉద్దేశ్యంతో చర్చిద్దామని ఈ బెంచెస్ నుండి మేము కూడా చెబుతున్నా, మేము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అంటే ఎలా?

(ప్రతి పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఇది అన్యాయం. సభ సజావుగా జరగడానికి సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాకుండా పోతున్నాయి. పేదవాళ్లను ఉద్దేశించి, అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీని అడిగిన ప్రశ్న మూడవసారి కూడా వాయిదా పడింది. క్వశ్చన్ అవర్ లేదు. ఏ సబ్జెక్ట్ లేదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు వీరభద్రరావు గారు ఇప్పుడు జె.ఎల్.సీని ఏర్పాటు చేయాలని అంటున్నారు. 1995 నుండి అన్ని భూ కేటాయింపులు గురించి కార్యక్రమం పెడదాం. దానిని కూడా తప్పనిసరిగా చర్చిద్దాం. చర్చకు ఈ ప్రభుత్వం వెనుకకు పోతుందని నేను అనుకోవడం లేదు. ముఖ్యమంత్రి గారు కూడా భూ కేటాయింపుల గురించి రెవ్యూ చేస్తున్నారు. ఇంత ఓపెన్‌గా, ఇంత చిత్త శుద్ధితో, ఈ ప్రభుత్వం ఉంటే.. లేనిపోని అరోపణలు చేస్తూ, సభా సమయాన్ని దుర్వినియోగం చేయడం మంచిది కాదు. రాఘవులు గారి ఆరోగ్యం బాగుండాలని నేను కోరుకుంటున్నాను. శంకర్‌రావు గారు కూడా డాక్టర్‌గా రాఘవులు గారి ఆరోగ్యం గురించి చెప్పారు. తరువాత, ప్రభుత్వం తరపున అభిప్రాయాన్ని చెప్పారు. మరొక మంత్రి గారు కూడా చెప్పారు. ఇంతమంది చెప్పిన తరువాత కూడా అడిగిన అంశం గురించి చెప్పమంటే ఎలా? ఇది చాలా అన్యాయం.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, మంత్రివర్యులు మాణిక్య వరప్రసాదరావు గారు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఇతోధికంగా సేవ చేస్తుందనే మాటను చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ వెకెన్సీలుంటే వాటిని భర్తీ చేయడానికి మినిమమ్ సర్వీసును రిలాక్స్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకున్న ఉదంతం మంత్రి గారికే తెలుసు. ఈ ఉదంతం వారు విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడే జరిగింది. రెండవ విషయం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇస్తే, ఈ ప్రభుత్వం దానిని ఉపసంహరించుకుంది. ఇక ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఈ ప్రభుత్వం ఏమి చేసినట్లు? ఈ ప్రభుత్వంలోనే ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాలపై మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ కాంపొనెంట్ ప్లాన్ గురించి గత నాలుగు సంవత్సరాల నుండి ఒక్కసారి కూడా చర్చకు రాలేదు. ఎప్పుడైనా ఏజెండాలో ఉందా?

MR. CHAIRMAN : I have not allowed any discussion, nothing will go on record. Now, discussion only on Weavers. Nageswara Rao garu, the Item No. IV will allow for short discussion on Weavers that will go on record. If any other discussion that will not go on record.

Dr. K. Nageswar : Sir, Nothing will go on record అని అంటే ఎలా? ఎస్సీ, ఎస్టీ కాంపొనెంట్ ప్లాన్ గురించి ఎప్పుడైనా ఏజెండాలో ఉందా?

MR. CHAIRMAN : Nageswar Garu, that is why, we have discussed on Tribes, you are not there. There is an ample record, we have discussed many times on ST, SC problems.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సమస్యల గురించి కాదు నేను అడిగేది. ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ మీద ఎప్పుడైనా చర్చకు వచ్చిందా?

MR. CHAIRMAN : Did you give any notice of motion like that in these 4 years?

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, నేను ఇచ్చాను. రికార్డులను పరిశీలించండి.

MR. CHAIRMAN : Every motion that is given allowed. Anyway, now on Weavers subject.

చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా,..

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, మీకు ఇష్టమైన వీవర్స్ సబ్జెక్ట్. మీకు పెట్ సబ్జెక్ట్. మీరు అడిగి షార్ట్ డిస్కషన్‌లో పెట్టించుకున్న సబ్జెక్ట్.

చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, 51 డిమాండ్స్ మీద చర్చ జరపడానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సబ్-ప్లాన్ చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన అంశంపై గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ సభలో చర్చకు రాలేదు. దీనిమీద రాఘవులు గారు నిరాహార దీక్ష చేస్తుంటే, ఆయనను అరెస్ట్ చేసి ఆసుపత్రిలో ఉంచారు కాబట్టి దీనిపై చర్చకు అనుమతిస్తే ప్రభుత్వానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

(అంతరాయం)

MR. CHAIRMAN : Now, I am adjourning the House and we will meet again on 24th March, 2011 at 10.00 A.M.

(Then the House adjourned at 11.19 A.M.)